
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 08 సెప్టెంబర్ 2025

# చంద్రబాబు... కోతల రాయుడు..!

- అనంతపురంలో నిర్వహిస్తోంది సూపర్ హిట్ సభ కాదు సూపర్ చీట్ సభ..!
- ఎన్నికలకు ముందు దాదాపు 200కు పైగా హామీలు ఇచ్చారు. సూపర్ సిక్స్‌లో రెండు పథకాలు అరకొర అమలు చేయగానే 'సూపర్ సిక్స్ - సూపర్ హిట్' అంటున్నారు..!
- చీటింగ్, దగా, మోసం, వంచనకు కేరాఫ్ చంద్రబాబు నాయుడు..!
- విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను వంచిస్తున్న చంద్రబాబుకు అనంతపురం రావడానికి అర్హత ఉందా..!
- ప్రజలకు క్షమాపణలు చెప్పి చంద్రబాబు జిల్లాకు రావాలి..!
- పయ్యావుల కేశవ్ ఫెయిల్యూర్ మినిస్టర్, మరో మంత్రి సవితమ్మ పులివెందులకు వెళ్లి దొంగ ఓట్లు వేయించే శ్రద్ధ జిల్లా ప్రజల పట్ల లేదు..!
- మంత్రి సత్యకుమార్ జాదవ్ డిల్లీలో ఉంటాడో, లక్నోలో ఉంటాడో, బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఉంటాడో, సొంత వ్యవహారాలు చక్కపెట్టుకుంటుంటాడో ఎవరికీ తెలీదు..!
- అనంతపురం, రాప్తాడు ఎమ్మెల్యేలు కడుపునకు అన్నం తింటున్నారా..!
- వారి నియోజకవర్గాల్లో 8 వేల ఇళ్ల నిర్మాణాలు జరగకుండా అడ్డుకుంటున్నారు..!
- అసమర్థ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధనాపేక్ష కోసం పేదల ఇళ్ల నిర్మాణం ఆటకెక్కించారన్న తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి..!
- ఆగ్రహం వ్యక్తం చేసిన రాప్తాడు మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



అనంతపురం, సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
ముఖ్యమంత్రి చంద్రబాబు...కోతల రాయుడు, తప్పుడు కూతల రాయుడు అని రాప్తాడు మాజి ఎంఎల్ఎ, వైకాపా సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. ఆదివారం వైఎస్ఆర్‌సిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో ఈనెల 9న తలపెట్టిన 'అన్నదాత పోరు' పోస్టర్లను ఆవిష్కరించారు. 9న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో పెద్ద ఎత్తున రైతులు, యూరియా కొరత బాధితులు, కృత్రిమ కొరత బాధితులు, చంద్రబాబు వంచనకు గురైన రైతులందరూ పోరాటానికి సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. అనంతరం తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు దాదాపు 200కు పైగా హామీలు ఇచ్చారు. సూపర్ సిక్స్‌లో రెండు పథకాలు అరకొర అమలు చేయగానే 'సూపర్ సిక్స్%-%సూపర్ హిట్' అంటున్నారు. వాటిల్లోనూ కోతలేకోతలు. అది సూపర్ హిట్ కాదు సూపర్ చీట్. చంద్రబాబు కోసిన కోతలు, ఆయన మేనిఫెస్టోలో రాసిన రాతలు కోటలు దాటాయి. ఆయన ఇచ్చిన హామీలకు 10 లక్షల కోట్లు అవసరం అవుతాయి. ఇప్పటిదాకా కనీసం 50 వేల కోట్ల పథకాలు కూడా ఇవ్వలేదు. అప్పుడే 'సూపర్ సిక్స్%-%సూపర్ హిట్' అంటూ మాట్లాడుతున్నారు. కోతల రాయుడు, తప్పుడు కూతల రాయుడు చంద్రబాబు.

2014 ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని లేదంటే ప్రతినెలా 2 వేలు భృతి ఇస్తామని హామీ ఇచ్చి ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా మోసం చేశారు. మళ్లీ ఇప్పుడు రెండోసారి అదే హామీ ఇచ్చి మోసం చేస్తున్నారు. అనంతపురం జిల్లాలో ఉపాధి లేక వలసలు వెళ్లే పరిస్థితి నెలకొంది. డ్వాక్రా మహిళలను రోడ్డుపాలు చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ఇస్తున్న పథకాలేవీ అపను, ఆ పథకాలతో పాటు అదనంగా ఇస్తానని హామీ ఇచ్చారు. మరీ ఈరోజు చేయూత, డ్వాక్రా రుణాల మాఫీ ఆసరా, నేతన్న నేస్తం అడ్రస్ లేకుండా చేశారు.

మోసాల చిట్టా పెట్టుకుని చంద్రబాబు ఏ మోహం పెట్టుకుని మాట్లాడుతున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి దుష్ప్రచారం చేసిన మీరు అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని చెప్పి ఈరోజు ఎలా కొనసాగిస్తున్నారు. మీరు అధికారంలోకి రావడానికి జగన్‌మోహన్‌రెడ్డిపై విష ప్రచారం చేశారు. ఆయన చేసిన మంచిని జనాల్లో కించపరిచారు.

జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు యూరియా కొరత కనిపించలేదా?. బ్లాక్‌మార్కెట్‌కు తరలించింది వాస్తవం కాదా?. ప్రైవేట్ డీలర్లు ఒక్కో యూరియా సంచి మీద రూ. 200 అదనంగా వసూళ్లు చేస్తున్నారు. తమ ప్రభుత్వంలో ఆర్‌బీకేలు ఏర్పాటు చేసి గ్రామస్థాయిలోనే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేశాం. మీకు చిత్తశుద్ధి ఉంటే ఆర్‌బీకేలను నిర్వీర్యం చేయరు.

ఈ 14 నెలల్లో జిల్లాకు చంద్రబాబు ఏమి ఎలగబెట్టారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఏమి తీసుకొచ్చారు. అవకాశం దొరికినప్పుడల్లా జగన్‌ను తిడుతూ లోకేష్ వద్ద మెప్పు పొందాలని చూస్తున్నారు. ఆయన వచ్చిన రోజు జిల్లాకు ఏమి చేశారో చెప్పించాలి.

ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇస్తామన్నారు. ఏ ఒక్క ఇల్లయినా ఇచ్చారా?. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థులు ఉచితంగా వైద్యవిద్య చదువుకునేందుకు 17 మెడికల్ కళాశాలలు తీసుకొచ్చి అందులో 7 నిర్మాణాలు కూడా పూర్తి చేశారు. చంద్రబాబు వచ్చిన తర్వాత వాటిని సంపూర్ణంగా ప్రైవేట్‌పరం చేశారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ విద్యుత్ చార్జీలు పెంచమని నొక్కివక్కాణించారు. వచ్చిన ఆర్నెళ్లల్లో ప్రజలకు 16 వేల కోట్లు వాతలు పెట్టారు. ఇది కాదా చీటింగ్, వంచన, మోసం.

జిల్లా ప్రజలను మోసం చేస్తున్న 14 మంది ఎమ్మెల్యేలు చంద్రబాబు సభావేదిక మీద నుంచి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. గ్రేటర్ రాయలసీమ పరిధిలో 40 వేల కోట్లు ఖర్చు చేస్తే సంపూర్ణంగా నీటి ప్రాజెక్టులు పూర్తవుతాయి. వాటిని పక్కన పెట్టేసి అమరావతికి మాత్రమే పరిమితయ్యారు. వెలిగొండ ప్రాజెక్ట్ గురించి పట్టించుకోవడం లేదు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు అనుమతులు తీసుకొచ్చేందుకు ఎందుకు చిత్తశుద్ధి చూపించడం లేదు. హంద్రినివా వెడల్పులో భాగంగా గత ప్రభుత్వం 6300 క్యూసెక్కులకు అనుమతులిచ్చి పనులు ప్రారంభిస్తే దానిని 3800 క్యూసెక్కులకు కుదించడం వంచనకాదా ఇది రాయలసీమ జిల్లాల ప్రజలను మోసం చేయడం కాదా? కాలువలు వెడల్పు చేసి డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం పూర్తిచేసిన తర్వాత చేయాల్సిన కాలువ లైనింగ్ పనులను కేవలం చిత్తూరు జిల్లాకు నీటిని తీసుకెళ్లేందుకు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడం జిల్లా రైతులకు మోసం చేయడం కాదా?. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను వంచిస్తున్న మీకు అనంతకు రావడానికి అర్హత ఉందా చంద్రబాబూ?

పయ్యావుల కేశవ్ ఫెయిల్యూర్ మినిస్టర్. మరో మంత్రి సవితమ్మ పులివెందులకు వెళ్లి దొంగ ఓట్లు వేయించే శ్రద్ధ జిల్లా ప్రజల పట్ల లేదు. మరో మంత్రి సత్యకుమార్ జాదవ్ డిల్లీలో ఉంటాడో, లక్నోలో ఉంటాడో, బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఉంటాడో, సొంత వ్యవహారాలు చక్కపెట్టుకుంటుంటాడో ఎవరికీ తెలీదు.

అనంతపురం, రాప్తాడు ఎమ్మెల్యేలు కనీసం కడుపునకు అన్నం తింటున్నారా? వారి నియోజకవర్గాల్లో సుమారు 8 వేల ఇళ్ల నిర్మాణాలను వారి స్వలాభం కోసం 14 నెలలుగా విజిలెన్స్ తనిఖీల పేరుతో నిలబెట్టారు. మరి విజిలెన్స్ రిపోర్ట్ సబ్‌మిట్ చేశారా? కోర్టులో కౌంటర్ దాఖలు చేయించారా? ఇళ్ల నిర్మాణాలు ఆపేందుకు, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదని అడ్వకేట్ జనరల్ స్పష్టం చేశాడు. సిగ్గుందా ఈ ఇద్దరి ఎమ్మెల్యేలకు, అసమర్థ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధనాపేక్ష కోసం పేదల ఇళ్ల నిర్మాణం ఆటకెక్కిందన్నారు. రాక్రీట్ సంస్థ ఇప్పటికీ 20 కోట్ల విలువైన యంత్రాలను జగనన్నకాలనీల్లోనే ఉంచుకుని ఎదురు చూస్తోంది. ప్రభుత్వం నుంచి అనువ-ంతులు రాగానే పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎమ్మెల్యేలకు ప్రతి ఇంటికీ 10 వేలు ఇవ్వాలంట. ప్రజలారా ఎమ్మెల్యేలకు రూ. 10 వేలు ఇచ్చేందుకు మీరు సిద్ధంగా ఉన్నారా.

## మహానాడుకు మించి సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ ఉండబోతోంది

- అధికారంలోకి వచ్చిన 14 నెలలు 90% హామీలు నెరవేర్చాం
- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే దగ్గుపాటి
- సూపర్ హిట్ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు
- చెప్పిన మాట ప్రకారం పథకాలు అమలు చేస్తున్నాం.. పల్లా శ్రీనివాసరావు
- అనంతపురం ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణంగా ఉంది... ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
అనంతపురం లో ఈ నెల పదిన జరుగుచున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనంతపురం సూపర్ సిక్స్ –సూపర్ హిట్ కార్యక్రమాన్ని మహానాడు మించిన్నట్లుగా అనంతపురం యమ్.యల్.ఏ.దగ్గుపాటి వెంకటప్రసాద్ తమ తెలుగుదేశంఅభిమానా సంఘం నాయకులు కార్యకర్తలుకలసి కడపలో జరిగిన మహానాడుకు మించి అనంతపురంలో సూపర్ సిక్స్–సూపర్ హిట్ విజయోత్సవ సభ ఉంటుందని...టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు తెలిపారు. ఈనెల పది న నగరంలోని జిఎంఆర్ గ్రౌండ్స్ లో జరుగునున్న సభకు సంబంధించిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్ రాజు, బండారు శ్రావణి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు అంజినప్ప, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, ఇతర ముఖ్య టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు. సభ నిర్వహణకు సంబంధించి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కొన్ని సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, బిజెపి, జనసేన కలిసికట్టుగా ఎన్నికల ముందు ప్రచారం చేశామని..ప్రజలకు నిర్దిష్టమైన హామీలు ఇచ్చామన్నారు. ఆ హామీలన్నీ ఇప్పుడు ఆ హామీల్లో కీలకమైనవన్నీ నెరవేర్చామన్నారు. సహజంగా ఎన్నికల ముందు హామీలు అమలు చేసి తాము అన్ని చేసినట్టుగా చెప్పుకుంటారని.. కానీ అధికారంలోకి వచ్చినపద్నాలనాలుగు నెలల లోపే నూరు శాతం హామీలు నెరవేర్చడం అన్నది గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. మరీ ముఖ్యంగా తల్లికి వందనం, ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం పై ప్రతి మహిళ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. అందుకే ఈ భారీ బహిరంగ సభ ద్వారా ప్రజలకు తామిచ్చిన హామీలు ఏ విధంగా అమలు చేశామన్నది చెప్పబోతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తో పాటు మొత్తం ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కూటమి పార్టీల నాయకులందరూ హాజరవుతారన్నారు. కడపలో మహానాడు తరహాలోని ఈ సభ కూడా విజయవంతం అవుతుందని పల్లా శ్రీనివాసరావు అన్నారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఈ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉంటుందని స్పష్టం చేశారు. సుమారుగా మూడున్నర లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉందని.. అందుకు తగిన విధంగా ఇక్కడ సభ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడ ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. మొత్తం నూటా అరువై నాలుగు మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని..మూడు పార్టీల నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలుపై ప్రతి ఇంటా సంతోషం కనిపిస్తోందని..ప్రజలు కూడా స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సంసిద్ధతతో ఉన్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## ఈనెల 9 తేదీ రైతు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

శింగనమల, సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
శింగనమల మండల కేంద్రంలో ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాతల పోరు కార్యక్రమం నిర్వహించిన వైసీపీ మండల నాయకులు ఈ సందర్భంగా వైసీపీ నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి సింగనమల మాజీ సింగల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరాంరెడ్డి వైసిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్ మాట్లాడుతూ నాడు రైతులు యూరియా కోసం లైన్లో నిలబడుతూ అనేక ఇబ్బందులు రైతులు ఎదుర్కొంటున్నారని అన్నారు వైసిపి ప్రభుత్వం లో రైతులకు సంపూర్ణమైన న్యాయం జరిగిందని అన్నారు తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఈనెల తొమ్మిదవ తేదీన సప్తగిరి సర్కిల్ నుంచి అనంతపురం ఆర్ డి ఓ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు
అలానే సింగనమల మండల కేంద్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహంకు పూలమాల లేసి నివాళులర్పించారు అనంతరం రైతు పోరు అనే పోస్టర్లను విడుదల చేశారు
తొమ్మిదో తేదీ జరగబోయే ఈ రైతు పోరు మహా వైసీపీ నాయకులు కార్యకర్తలు



ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి విజయవంతం చేయవలసినదిగా కోరారు
ఈ కార్యక్రమంలో నాగలగుడ్డం దాసరి వెంకటరమణ నార్పల సత్యనారాయణ రెడ్డి పూల ప్రసాదు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 10న "సూపర్ సిక్స్-సూపర్ హిట్" ప్రోగ్రామ్ విజయవంతం చేద్దాం : జనసేన తోట ఓబులేసు,యువ నాయకుడు తోట రామమోహన్

శింగనమల, సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
కూటమి ప్రభుత్వ నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకం హామీలను ప్రభుత్వము ఏర్పడ్డాక దాదాపు అమలు చేయడం లో ఘనవిజయం సాధించిన సంధర్బంగా,ఈ నెల 10 వ తేదీన అనంతపురం నగర శివార్లలోని జిఎంఆర్ గ్రౌండ్స్‌లో జరిగే "సూపర్ సిక్స్–సూపర్ హిట్ " భారీ బహిరంగ సభలో గౌరవ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి సారి డిప్యూటీ సీఎం హొదాలో అనంతపురం జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా జనసేన అధినేత,ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల శాసన సభ్యులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు,వీర మహిళలు, అభిమానులు భారీ ఎత్తున



పాల్గొంటున్న సందర్భంగా,ఈ కార్యక్రంలో సింగనమల మండల కూటమి ప్రభుత్వ నాయకులు, అధికారులు, జనసేన నాయకులు,వీర మహిళలు, జనసైనికులు,పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేయవలసిందిగా కోరుతున్నట్లు జనసేన పార్టీ సింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులే-సు జనసేన యువ నాయకులు తోట రామమో-హన్ తెలియజేశారు.

## పల్లె రఘునాథ్ రెడ్డి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్ సిక్స్ విజయోత్సవ సభ పై చర్చించిన మంత్రులు

పుట్టపర్తి ఈ నెల 10 న అనంతపురం జిల్లాలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సక్సెస్ మీట్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తోపాటు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు హాజరవుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి సభ ప్రాంగణాన్ని,వేదిక , వీఐపీ పార్కింగ్, భారీగా తరలివచ్చే జన సమీకరణ ,భోజన సౌకర్యం, వాహనాల ఏర్పాట్లు, ట్రాఫిక్ పై మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలతో మంత్రి అనగానే సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, రాంప్రసాద్ రెడ్డి,మంతెన సత్యనారాయణ రాజు స్థానిక ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా చర్చించారు. నియోజకవర్గాల వారీగా జన సమీకరణ వాహనాలు ఏర్పాట్లపై సంబంధిత ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా మాట్లాడారు. రాయలసీమ జిల్లాలోని అనంతపురంలో జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు కూటమి పార్టీల మంత్రులు ఎమ్మెల్యేలతో నిర్వహించే సూపర్ సక్సెస్ సభ ను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించి విజయవంతం చేయాలని మంత్రులు అనగాని సత్యప్రసాద్ గొట్టిపాటి రవికుమార్ రాంప్రసాద్ రెడ్డి మంతెన సత్యనారాయణ రాజు ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా ప్రస్తావించారు. అక్కడే



ఉన్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో మంత్రులు ప్రత్యేకంగా మాట్లాడారు.రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్ గొట్టిపాటి రవికుమార్ రాంప్రసాద్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ కోవెలమూడి రవీంద్ర సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్య నారాయణ రాజు , ఎమ్మెల్యేలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు పల్లె కుటుంబ సభ్యులైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి,తో కలసి అల్పాహారం తీసుకున్నారు. అనంతరం పల్లె నివాసం ఎంతో అద్భుతంగా ఉందని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగింత



యాడికి, సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
ఉదయం తప్పిపోయిన బాలుడిని గంట వ్యవధిలోనే తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన ఆదివారం యాడికి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. యాడికి పోలీసులు తెలిపిన వివరాల మేరకు పుట్లూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తమ్మినేని సునీతమ్మ భర్త రామ్మోహన్ వారి కుమారుడు తమ్మినేని కృష్ణకుమార్ (6) తో కలసి యాడికి గ్రామానికి వచ్చి ఉండగా కృష్ణ కుమార్ ఆడుకుంటూ యాడికి గ్రామంలో ఇంటి నుండి తప్పిపోయి మండల కేంద్రంలోని తిరునాంపల్లి గ్రామ రోడ్డులో ఏడుస్తుండగా అటువైపు వెళుతున్న వ్యక్తి బాలుడిని తీసుకొని వచ్చి యాడికి పోలీస్ స్టేషన్ లో అప్పగించగా యాడికి పోలీసు వారు ఒక గంట వ్యవధిలోనే బాలుడి తల్లిదండ్రులను గుర్తించి వారికి సదరు బాలుడిని అప్పగించారు. తమ కుమారుడిని క్షేమంగా అందించిన పోలీసులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు

## చంద్రబాబు సభను విజయవంతం చేయండి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు



యాడికి, సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
ఈనెల 10వ తేదీన అనంతపురంలో జరగనున్న తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సభను విజయవంతం చేయాలని యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రుద్రమ నాయుడు మాట్లాడుతూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ లో భాగంగా ఈనెల 10వ తేదీన అనంతపురంలో జరిగే బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యేలు అందరూ పాల్గొంటారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు అనంతపురంలో జరిగే చంద్రబాబు బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు

## ఉపాధ్యాయుడు కార్తీక్ కి ఘన సన్మానం



యాడికి, సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
గురువు పట్ల తన కృతజ్ఞతని వ్యక్తం చేస్తూ, హిందూపురం నుంచి యాడికి వచ్చి ఘనంగా సత్కరించిన సందర్భం యాడికిలో చోటు చేసుకుంది. ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో హిందూపురానికి చెందిన నరసింహమూర్తి ఎస్ ఏ ఇంగ్లీష్ లో జాబ్ సాధించారు. అయితే ఈ జాబ్ వెనక ఇంగ్లీషు రచయిత ఫ్యాకల్టీ టీచర్ కార్తీక్ పాత్ర ఎనలేనిదని, ఇంగ్లీష్ లో గల తన అపార అనుభవాన్ని డీఎస్సీ పరీక్షల సమయంలో ఎంతో మంది అభ్యర్థులకు నూరి పోశారని, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఈ రోజు ఈ ఉద్యోగం సాధించానని నరసింహమూర్తి తెలిపారు. కార్తీక్ ఇంగ్లీష్ గ్రామర్ బోధించడంలో దిట్ట అని, ఎంతటి కష్టమైన టాపిక్ సైతం, అభ్యర్థులకు సులభంగా నేర్పించడంలో ఆయనకి వెన్నతో పెట్టిన విద్య అని, ఇటీవల ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాల్లో కూడా 23 మంది తన విద్యార్థులు కానిస్టేబుల్స్ గా ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ సన్మానం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 300 మంది తన విద్యార్థులు ఈ డీఎస్సీలో సెలెక్ట్ అయ్యారని, ఒక గురువుగా ఇంతకంటే ఎక్కువ ఏదీ సంతోషం ఇవ్వదని కార్తిక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

## రేఅన్నదాత పోరుబాట పోస్టర్లు విడుదల



ఉరవకొండ , సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
ఉరవకొండ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో 'అన్నదాత పోరుబాట'పోస్టర్లను వైఎస్ఆర్ సీపీ నాయకులు ఆదివారం విడుదల చేశారు. ఈ నెల 9 గుంతకల్లు ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగే ధర్నాను రైతులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వీరన్న ,వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్ గౌడ్ , విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పవతి, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్ర స్వామి, మాజీ కురువ సంఘం డైరెక్టర్ కౌడికి గోవిందు, వైఎస్ఆర్సిపి నాయకులు ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు. యూకేడి ఫోటో రైట్ అప్. పోరుబాట పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం.

## ఉత్తమ అవార్డు అందుకున్న రజినికి సన్మానం.



ఉరవకొండ , సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయలను ఎన్నిక చేసుకొని ఎన్జీవో ఓం ధర్మవరం వేదికగా అవార్డు ప్రధాన ఉత్సవం కార్యక్రమం జరిగింది. యుటిఎఫ్ ధర్మవరం జోన్ , ఆత్మీయ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధాన ఉత్సవం నందు నంది అవార్డు గ్రహీత సినీరంగ నటుడు నాగినీడు తో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరిస్తున్న శ్రీమతి రజని జిల్లా పరిషత్ హై స్కూల్ హెూత-ురు వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రామప్ప చౌదరి , యుటిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి విశేష పూజ కార్యక్రమం నిర్వహించిన ఆలయ కమిటీ



ఆత్మకూరు , సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆదివారం రోజున ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.బాబు విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం పాలాభిషేకం, పంచామృత అభిషేకం అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మహామంగళహారతి, పల్లకి సేవ మరియు కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హెూవ-ుము" నిర్వహించడమైనది. భక్తులు స్వామివారి అభిషేకం మరియు హెూమము నందు పాల్గొనడమైనది.
మరియు భాద్రపద మాస శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆదివారం రాత్రి 9-56 గంటలకు నుండి సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడుట వలన శ్రీ సుబ్రమణ్య స్వామి వారి దేవస్థానములో ఆదివారం ఉదయం నుండి నిత్య పూజలు, మహా నైవేద్యం సమర్పణ అనంతరం మధ్యాహ్నం 1-00 ఎంకు దేవాలయం మూసివేయడమైనది,
తిరిగి రేపు ఉదయం తేది 8-9-2025, సోమవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం ఉఎం 7-00 గంఎం నుండి భక్తులకు స్వామి వారి దర్శనం ఉంటుందని భక్తులు గమనించగలరని ఈవో బి.బాబు అన్నారు.

## 9న అన్నదాత కు అండగా వైసిపి రైతు పోరు బాటు




కూడేరు, సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
రాష్ట్ర వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త వై విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో రైతు పోరుబాట కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని ఆర్డిఓ కార్యాలయాల ముందు సెప్టెంబర్ 9న రైతుకు అండగా రైతు పోరుబాటు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. మండల పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ఎంపీపీలు జడ్పిటిసిలు వ్యవసాయ అనుబంధ సంఘం నాయకులు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత-ుున కదిలి రావాలని. రాష్ట్రంలోనే అన్ని ఆర్డిఓ కార్యాలయాల ముందు నిరసన ప్రదర్శనలు జరిపి ఆర్డిఓ లకు మెమొరాండాలు ఇవ్వాల్సి ఉంది మండల పార్టీ కమిటీ సభ్యులు అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించి వజ్రకరూరు విడపనకల్, ఉరవకొండ మండలాలకు సంబంధించిన రైతులు కార్యకర్తలు గుంతకళ్ళలో పాల్గొనాలి 9వ తేదీ మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు గుంతకల్ వైయస్సార్ విగ్రహం నుండి ఆర్ డి ఓ కార్యాలయం వరకు బైకుల్లో ర్యాలీగా వెళ్లి ఆర్ డి ఓ కి మెమోరాండం ఇచ్చే కార్యక్రమం ఉంటుంది. కూడేరు బెలుగుప్ప వారు కళ్యాణదుర్గం అనంతపురం కార్యాలయాల దగ్గర జరిగే కార్యక్రమంలో పాల్గొనాలి. రైతు సంఘం మండల నాయకులు ప్రధాన పాత్ర వహించాలి ఇతర అనుబంధ సంఘాల సభ్యులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్లాన్ చేసుకోవాలి, రైతు సమస్యలు ప్రధానంగా రైతులకు ఇప్పుడు సబ్సిడీ కానీ ఇన్సూరెన్స్ కానీ రైతు భరోసా పంటల ధరలు సాగునీరు లాంటి సమస్యలనీ వేలుగులోకి తేవాలి. రైతులకు ప్రధానంగా యూరియా సమస్య తలెత్తడంతో 9న రైతు సంస్థపై పోరుబాటు కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఎంపీపీలు సర్పంచులు జడ్పిటిసిలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మనవి.

## అన్నదాత పోరుబాట పోస్టర్లను ఆవిష్కరణ



మడకశిర, సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
మడకశిర నియోజకవర్గం గుడిబండ మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, గుడిబండ మండలం కన్వీనర్ డీల్ యంజారేగౌడ్, గుడిబండ సర్పంచ్ కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ నాయకులు అన్నదాత పోరుబాట పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర రైతాంగం నట్టేట మునిగిపోయారన్నారు. పండించిన పంటలకు ధరల స్థిరీకరణ లేక పంటలకు ఎరువులు సరఫరా చేయలేక కాలయాపన చేస్తున్న ఈ ప్రభుత్వంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన పెనుగొండ ఆర్డిఓ కార్యాలయం ముందు అన్నదాత పోరుబాట ధర్నా చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వైకాపా పంచాయతీ అధ్యక్షుడు నాగేంద్ర, రామచంద్ర,రామాంజి,నాచేపల్లి మంజు, రాహుల్,బుడిగిరంగప్ప,రంగధామప్ప, సయ్యద్, నాగమణి,కరినింగ,చంద్రప్ప,పరమేష్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

## రెడ్డొచ్చెమొదలు పెట్టె

- రూ 33లక్షలా,75 వేలు హుండీ ఆదాయం.
- 12 గ్రాముల బంగారం,
- 697 గ్రాముల వెండి భక్తుల బాహూకరణ.
- 110 రోజుల రికార్డ్ బ్రేక్ కలెక్షన్.




ఉరవకొండ, సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
రెడ్డొచ్చుమొదలు పెట్టె అన్న చందంగా పెన్నోబిలం దేవ-స్థానం పరిస్థితి మారింది. తాజాగా హుండీ కానుకలను లెక్కించారు. రికార్డ్ స్థాయిలో ఆదాయం ఒనగూరింది. 110 రోజులకు భక్త జనులు సమర్పించిన కానులు లెక్కించారు. బంగారం, వెండి కానుకలు వచ్చాయి.
హుండీ కానుకలను ఈఓ తిరుమల రెడ్డి ఆధ్వర్యంలో లెక్కించారు.
రూ 33,75,028/- ముప్పై మూడు లక్షల డెబ్బై ఐదు వేల ఇరవై ఎనిమిది రూపాయలు వచ్చింది ఈ మొత్తం 20.05.2025 నుండి 06.09.2025 వరకు 110 రోజులకు గాను వచ్చింది. బంగారు 12 గ్రాములు 900 మిల్లీలు మరియు వెండి 697 గ్రాములు వచ్చినట్లు ఈఓ తిరుమల రెడ్డి తెలిపారు.
గతం లో ఆమిద్యాలకు చెందిన భక్తులు రంగయ్య సమర్పించిన నిలువు దోపిడీ కానుకలు విషయంలో అక్రమాలు జరిగిన నేపథ్యం లో ఈసారి పక్కద్బందీగా లెక్కింపు నిర్వహించారు. దీంతో రికార్డు వేయకు మేరకు బంగారం వెండి నగదు దేవస్థానానికి వొనగూరింది.
కాగా దేవస్థానానికి భక్తులనుంచి విరాళాలు వెల్లువెత-ుుతున్నాయి.
రథనిర్మాణానికి గ్రహణం : రత నిర్మాణానికి కావలసిన దేవస్థానం వద్ద ఉన్నప్పటికీ నిర్మాణం పట్ల చోద్యం చూ-స్తున్నారు. దీంతో రథనిర్మానానికి గ్రహణం పట్టినట్లు అయింది ఇక దేవస్థానంలో పంచలోహ విగ్రహాలు చోరీకి గురైన అటు పాలకమండలి గాని ఇటు దేవస్థాన అధికారులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదు. పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే పెన్నోబిలం కి మంచి క్రేజీ వస్తుంది. అయితే ఆ దిశగా అడుగులు వేయటం లేదు. అన్నీ ఉన్నా అల్లుని నోట శని అన్న చందంగా పెన్నోబిలం స్థితి కి. చేరుకుంది
తక్షణమే రథ నిర్మాణం చేపట్టి పెన్నోబిలం రూపురేఖలు మార్చాలని భక్తులు కోరుతున్నారు. పనిచేసే ఈవో రమేష్ బాబు సెలవు పై వెళ్లడంతో దేవస్థాన పరిస్థితి రెడ్డొచ్చి మొదలుపెట్టే అన్న చందంగా మారిందని భక్తులు విమర్శలు గుప్పిస్తున్నారు

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మూసివేత - ప్రముఖ ఆలయాలన్నీ మూసివేత.



ఉరవకొండ, సెప్టెంబర్ 7 (అనంత ప్రభ):
సంపూర్ణ చంద్రగ్రహనాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రముఖ దేవస్థానాలన్నీ మూసివేశారు. సూపర్ సిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, పుట్టు శిల ఉద్భవ లక్ష్మమ్మ ఆలయాన్ని ఆదివారం మూసివేశారు.
తిరిగి సోమవారము స్వామి వారికి సుప్రభాత సేవ, పుణ్యావాహచనం, సంప్రోక్షణ తదనంతరం ఉదయం 06:00 గంటలకు పునః దర్శనం ఉంటోందని ద్వారకానాథ చార్యులు, యం.బాలాజీ తెలిపారు.
ఇది ఇలా ఉండగా పదో వార్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, మార్కండేయ స్వామి, మల్లేశ్వరస్వామి, గవిమటసిద్దేశ్వర స్వామి, నీలక%శీ%టేశ్వరస్వామి దేవస్థానాలతో సహ బూదగవి శ్రీ సూర్య నారాయణ స్వామి దేవస్థానాలు, వెలిగొండ భగళా ముఖి,, పెద్ద ముస్తూరు లోని అష్ట దళ సిద్దేశ్వరుని, వై రామ్ పురం లోని ఎర్రి తాత, రాయంపల్లి పోతప్ప దేవస్థానాలు మూత వేశారు. తిరిగి సోమవారం పునః దర్శనం చేస్తారని ఆయా దేవస్థానాల పూజారులు తెలిపారు

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కి స్వాగతం పలికిన దగ్గుపాటి ప్రసాద్.



అనంతపురం, సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కేంద్రంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ ఏర్పాట్ల పరిశీలనకు అనంతపురం విచ్చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గారికి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు స్వాగతం పలికిన అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్. అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ , మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గారు, సత్య సాయిజిల్లా అధ్యక్షులు అంజినప్ప గారు టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గారికి స్వాగతం పలికారు

## ఉత్తమ అవార్డు స్వీకరిస్తున్న కళా సుధాకర్




ధర్మవరం, సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
సత్యసాయి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఆత్మీయ ట్రస్ట్ మరియు యుటిఎఫ్ ధర్మవరం జోన్ వారు నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు నంది అవార్డు గ్రహీత నాగినీడు సినీ నటుడు అవార్డులు ప్రధానోత్సవం జరిపారు

## విద్యుత్ శాఖ మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన హిందూపురం పార్లమెంటు అధికార ప్రతినిధి



ఆత్మకూరు , సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నివాసంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ పై అనంతపురంలోని జిఎంఆర్ గ్రౌండ్లో ఈనెల 10వ తేదీన నిర్వహిస్తున్న బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్న సందర్భంగా అనంతపురం కి పక్కనే ఆనుకొని ఉన్నటువంటి రాప్తాడు మండల నుండి పెద్ద ఎత్తున జన సమీకరణతో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం విద్యు శాఖ మంత్రి గొట్టపాటి రవికుమార్ ను హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు.

## శ్రీ బుుష్యశృంగ మహాముని స్వామి భక్తాదులు సేదతీరే ఆశ్రమం శిధిలావస్థకు చేరుతోందా...!



శింగనమల, సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
ఆశ్రమం పునరుద్దరించాలనీ కోరుతున్న స్వామివారి భక్తాదులు...
శింగనమల మండల కేంద్రంలోని హైస్కూల్ ఏదురుగా ప్రధాన రహదారి ప్రక్కనే శ్రీ బుుష్యశృంగ మహాముని స్వామి వారి భక్తాదులు గ్రామ ప్రజలు సేదతీరే ఓంనమఃశివాయ ఆశ్రమం శిధిలావస్థకు చేరుతోందని ఆ అశ్రమంను పునరుద్దరిస్తే ఏంతో ఉపయోగకరంగా వుంటుందని స్వామివారి భక్తాదులు,పలువురు గ్రామ-స్థులు కోరుతున్నారు. గతంలో ఇక్కడ శ్రీబుషింగమయ్య కొండపైకి వెళ్ళలేని వారు ఈ అశ్రమంలో నిద్రించే వారని పెద్దలు చెబుతున్నారు. ఈ అశ్రమంలో శ్రీ బుషింగమయ్య స్వామి విగ్రహం, ఓంనమఃశివాయ శివుడి విగ్రహం, శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాలు వుండేవని పలువురు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి అశ్రమంను శుభ్రం చేయించి భక్తాదులకు అనుగుణంగా తీసుక రావాలని పలువురు కోరుతున్నారు


## ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేద్దాం.




ఉరవకొండ , సెప్టెంబర్ 7 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాఉబు నాయుడు . సూపర్ సిక్స్ పథకాల సక్సెస్ మీటింగ్ కు జిల్లా కేంద్రం అనంతపురం కి విచ్చేయుచున్న సందర్భంగా.. ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారి ఆదేశాల మేరకు.... లత్తవరం గ్రామ మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప గారి ఆధ్వర్యంలో..... మీటింగ్ కు లత్తవరం గ్రామం లో బుధవారం 10-09-2025 ఉదయం 11 గంటలకు వెహికల్స్ రెడీగా ఉంటాయి. కావున గ్రామ కూటమి నేతలు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

## బ్రాండెడ్ నారాయణ పై తప్పుడు రాతలు రాస్తే చూసు ఊరుకోం

### ఆంధ్రప్రదేశ్ బి.సి,ఎస్.సి, ఎస్ టి,మైనార్టీ స్ట్రీట్ వెండర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు పార్వతమ్మ.



అనంతపురం, సెప్టెంబర్ 7 (అనంత ప్రభ): అనంతపురం అర్బన్ శ్రీనివాస్ నగర్ లో నివాసం ఉంటున్న బ్రాండెడ్ నారాయణ కి ఓనర్లకి మధ్య ఉన్న వివాదం కోర్టులో నడుస్తుంది. ఈ వివాదం పై మీడియా మిత్రులు బ్రాండెడ్ నారాయణ పైన ఉన్నవి లేని కల్పించి రాయడం మంచిది కాదని మీడియా అంటే పదిమందికి సాయం చేయాలి కానీ డబ్బు కోసం తప్పుడు రాతలు రాస్తే చూస్తూ ఊరుకోమంటూ ఆంధ్రప్రదేశ్ బి.సి,ఎస్.సి, ఎస్ టి,మైనార్టీ స్ట్రీట్ వెండర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు పార్వతమ్మ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రాండెడ్ నారాయణ అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారు లేరని బట్టల బిజినెస్ చేస్తూ ఎలాంటి లాభాల ఆశించకుండా మహిళలకు తనకు పడిన రేటుపై రూపాయి మాత్రమే పెట్టుకుని బట్టలను అందిస్తూ వందలాది మంది మహిళలకు ఉపాధి కల్పిస్తున్న బ్రాండెడ్ నారాయణ పై లేనిపోని రాతలు రాస్తుంటే చూస్తూ ఊరుకోమని ఆయన మాకు తమ్ములాంటి వాడని ఒకసారి మీడియా మిత్రులుగాని ఎవరైనా గాని అవాస్తవాలు అతనిపై రాస్తే లీగల్ గా చర్యలు తీసుకుంటామని మా తమ్ముడు బ్రాండెడ్ నారాయణ కోసం మేము ఎంత దూరమైనా వెళ్తామని ఆంధ్రప్రదేశ్ బి.సి,ఎస్.సి, ఎస్ టి,మైనార్టీ స్ట్రీట్ వెండర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు పార్వతమ్మ హెచ్చరించారు

## కర్నూల్ లో హైకోర్ట్ బెంచ్ తెచ్చుకోక పోతే దద్దమ్మలవుతాం.న్యాయ వాది కృష్ణ మూర్తి



ఉరవకొండ , సెప్టెంబర్ 7 (అనంత ప్రభ) కర్నూలు జిల్లాలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయకపోతే మనం దద్దమ్మలవుతావని సీనియర్ న్యాయవాది కృష్ణమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ

200 వందల అడ్వకేట్ లతో కూడిన నోటీసు యిచ్చినసంగతులు తెలిసిందే. ఆంధ్రా హైకోర్టు బెంచ్ రాయలసీమ కర్నూలు లో పెట్టాలని,కర్నూలు జిల్లా బారు అడ్వకేట్ ల సర్వసభ్య సమావేశం యేర్పాటు చేసి చర్చించాలని,కార్యాచరణ చెయ్యాలని. కోరినట్లు ఆయన తెలిపారు.

రాజకీయ పార్టీలు వాటి కార్యక్రమాలు కర్నూలు బారు నట్టింట్లోకి వచ్చినాయి. 16-11-1937 శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారము రాయలసీమ కర్నూలులో ప్రధాన హైకోర్టు యే పెట్టాలిపెట్టలేదు. గత ప్రభుత్వం న్యాయ రాజధాని ( ప్రధాన హైకోర్టు) యిస్తాను రాయలసీమ కర్నూలుకు అన్నది తీరా మొండి చెయ్యి చూపి యివ్వలేదు. తర్వాత కూటమి ప్రభుత్వం తన ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందు పరుచుకొని ఆంధ్రా హైకోర్టు బెంచ్ రాయలసీమ కర్నూలు లో యేర్పాటు చేస్తాం అన్నది యివ్వలేదు యింత వరకు.కూటమి ప్రభుత్వం వచ్చి కూడా రెండు ఏండ్లు దగ్గర దగ్గర అవుతున్నది. నాకు తెలిసి కర్నూలు జిల్లా బారు అడ్వకేట్లం భారీ స్థాయి ఉద్యమం చేపట్టితే తప్ప ఆంధ్ర హైకోర్టు బెంచ్ రాయలసీమ కర్నూలు కు రాదు. ఎందుకంటే ఆంధ్ర దక్షిణ మధ్య కోస్తా అమరావతి నయా కోటీశ్వర్ ధనిక సంపన వర్గాలు రాయలసీమ ప్రాంతము కర్నూలు కు ఆంధ్రా హైకోర్టు బెంచ్ యేర్పాటు చెయ్యడం వద్దూ,అవసరం లేదని ఆంధ్రా హైకోర్టు లో పిటిషన్ లు వేసి అడ్డగించిన విషయం మనకు విధితమే. అంతే కాదు ఆంధ్రా హైకోర్టు బెంచ్ కర్నూలుకు రావడానికి చాలా పెను ప్రమాదం

ఏర్పడింది. కోస్తాంధ్ర జడ్జీలు ఆంధ్రా హైకోర్టు లో 15 గురు యిప్పటికీ ఉన్నారు. వివిధ రాష్ట్రాలలో పనిచేస్తున్న ఆంధ్ర కోస్తా జడ్జీలు ఆంధ్రా హైకోర్టు కు బదలీపై వచ్చారు. నేను ఎందుకు

యీ విషయం చెప్పుచున్నాను అంటే, ఆంధ్రా హైకోర్టు బెంచ్ రాయలసీమ కర్నూలు యేర్పాటు చెయ్యడానికి ఆంధ్ర హైకోర్టు పూర్తి

స్థాయి (అనగా ఆంధ్రా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తో పాటు

ఆంధ్రా హైకోర్టు జడ్జీలు) సమావేశం అయి ఒక్కొక్కరి అభి

ప్రాయం చెప్పాలి. ఆంధ్రా హైకోర్టు లో తిష్ట వేసిన15 గురు ఆంధ్ర కోస్తా జడ్జీలు సర్వ సాధారణంగా ఆంధ్రా హైకోర్టు బెంచ్ రాయలసీమ కర్నూలు కు వద్దూ ఖచ్చితముగా 100% చెప్పుతారు.చెప్పితిరుతారు అనుటలో సందేహము లేదు గాక లేదు. మన రాయలసీమ ప్రాంతం కర్నూలుకు ఆంధ్రా హైకోర్టు బెంచ్ కూడా తెచ్చుకోలేక పోతే మనంత దద్దమ్మలు,చేతకాని దద్దమ్మలు ఎవ్వరు ఉండరు. అందుకే మీకందరికీ వినాయపూర్వక విజ్ఞప్తి ఆంధ్ర రాష్ట్ర హైకోర్టు బెంచ్

కర్నూలుకు రావాలంటే రాజకీయాలను పూర్తిగా ప్రక్కకు పెట్టీ పోరాటం చేస్తే తప్ప అస్సలు రాదు ఆంధ్ర హైకోర్టు బెంచ్ రాయలసీమ కర్నూలు కు. పోరాటం తప్ప వేరే మార్గం లేదు.

ఈ నెల 18 నుంచి ఆంధ్ర అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు జరగ బోతున్నవి. యీ సందర్భముగా కోర్టులు పనిచేస్తూ, కర్నూలు శ్రీకృష్ణ దేవరాయలు దర్న చౌక్ దగ్గర టెంట్ వేసుకొని నిరసన దీక్షలు చెయ్యాలి అని ఆంధ్ర హైకోర్టు బెంచ్ రాయలసీమ కర్నూలు లో యేర్పాటు చెయ్యాలని రాజకీయాలను పూర్తిగా ప్రక్కకు పెట్టీ ఆంధ్రా హైకోర్టు బెంచ్ రాయలసీమ కర్నూలుకు సాధించి తీరుతామని న్యాయవాది కృష్ణ మూర్తి తెలిపారు.







## వీటిని రాస్తే దోమలు కుట్టవట..



లైట్ కలర్ డ్రెస్సెస్..

మీరు గమనించారా.. డార్క్ కలర్స్ డ్రెస్సెస్ వేసుకుంటే దోమలు ఎక్కువ కుడతాయి. అలా కాకుండా ఉండేందుకు లైట్ కలర్ బట్టలు వేసుకోవాలి.

నిండుగా బట్టలు వేసుకోవడం..

చర్మం కనిపించేలా బట్టలు వేసుకుంటే దోమలు కుడతాయి. అందుకే నిండుగా కవర్ అయ్యేలా బట్టలు వేసుకోండి. దీని వల్ల దోమలు కుట్టకుండా తప్పించుకోవచ్చు.

గాలి వీచే చోట్ల ఉండడం..

గాలికి దోమలు చాలా వరకూ ఉండవు. కాబట్టి, మీరు గాలి ఎక్కువగా ఉండే స్థలంలో ఉండండి. దీంతో దోమలు మిమ్మల్ని ఎక్కువగా కుట్టవు. మీ చుట్టు కూడా ఉండవు.

ఇంటి చుట్టు పక్కల ఉండే చెత్తని క్లీన్ చేయాలి. గడ్డిని తీసేయాలి. ఇందులోనే ఎక్కువగా దోమలు ఉంటాయి. వీటిని క్లీన్ చేయడం వల్ల దోమలు కుట్టకుండా తప్పించుకోవచ్చు.

## పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్



దోశె, ఇడ్లీ, వడ...ఇవే బ్రేక్ ఫాస్ట్‌లు తిని తిని బోరు కొట్టిందా? అయితే ఇలా పెసర, సొరకాయ దోశెలు వేసుకుని తినండి. కొబ్బరి చట్నీతో ఈ దోశెను తింటే రుచి మామూలుగా ఉండదు. ఆరోగ్యానికి పెసర్లు, సొరకాయ... రెండూ మేలే చేస్తుంది. కాబట్టి వీటిని తినడం వల్ల అంతా ఆరోగ్యమే.

కావాల్సిన పదార్థాలు
పెసర పప్పు - ఒక కప్పు
సొరకాయ ముక్కలు - ఒక కప్పు
బియ్యప్పిండి - ఒక స్పూను
అల్లం ముక్క - చిన్నది
పచ్చిమిర్చి - రెండు
కొత్తిమీర - ఒక కట్ట
నూనె - రెండు టేబుల్ స్పూన్లు
ఉప్పు - రుచికి సరిపడా

తయారీ ఇలా

1. పెసర పప్పు ముందు రోజు రాత్రే నానబెట్టుకోవాలి.
2. ఉదయం మిక్సీలో పెసరపప్పు, అల్లం, పచ్చిమిర్చి వేసి మెత్తగా రుబ్బుకోవాలి.
3. ఆ మిశ్రమం మరీ జారుగా కాకుండా గట్టిగా రుబ్బుకోవాలి.
4. సొరకాయ ముక్కలను కూడా మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి.
5. ఆ సొరకాయ పిండిని పెసరపప్పు మిశ్రమంలో కలుపుకోవాలి.
6. అందులో కొత్తిమీర తరుగు, బియ్యప్పిండి, ఉప్పు కలుపుకోవాలి.
7. పిండి మరీ గట్టిగా ఉండే కాస్త నీళ్లు కలుపుకోవచ్చు.
8. స్టవ్ పై పెనం పెట్టి నూనె వేసుకోవాలి. పిండిని దోశెలా వేసుకోవాలి.
9. రెండు వైపులా కాల్చుకుని కొబ్బరి చట్నీతో తింటే ఆ టేస్టే వేరు.

పెసరపప్పు తినడం వల్ల బరువు పెరగరు. కాబట్టి పెసరట్టును తరచూ చేసుకుని తింటే మంచిది. పెసరట్టు తినడం వల్ల త్వరగా పొట్ట నిండిన ఫీలింగ్ వస్తుంది. తద్వారా ఎక్కువ తినకుండా కంట్రోల్ చేసుకోవచ్చు. పెసరపప్పులో పొటాషియం, ఐరన్ అధికంగా ఉంటాయి. అందువల్ల రక్తహీనత సమస్య రాకుండా ఉంటుంది. అంతే కాదు పెసర్లు అధిక రక్తపోటు బారిన పడకుండా కాపాడతాయి. కండరాల తిమ్మిరి, నొప్పులను తగ్గించడంలో ఇవి ముందుంటాయి. వీటిలో మెగ్నీషియం, రాగి, ఫోలేట్, ఫైబర్, విటమిన్ బి6 వంటి ఆవశ్యక పోషకాలు ఉంటాయి.

సొరకాయ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కాల్షియం, విటమిన్ సి, ఫాస్పరస్, బి కాంప్లెక్స్ అధికంగా ఉంటుంది. సొరకాయ తినడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది. కాబట్టి సొరకాయ దోశె వేసవిలో తినడం వల్ల శరీరానికి చల్లదనం వస్తుంది. సొరకాయల్లో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ఆయుర్వేదం చెప్పిన ప్రకారం సొరకాయ, పెరుగు కలిపి తింటే ఎంతో ఆరోగ్యం. సొరకాయ తినడం వల్ల శరీరానికి అందే కేలరీలు చాలా తక్కువ. కాబట్టి బరువు పెరుగుతామన్న భయం అవసరం లేదు. మూత్రాశయ ఇన్ఫెక్షన్ సమస్య ఉన్న వారికి సొరకాయ చాలా మేలు చేస్తుంది. ఇది తినడం వల్ల దాహాన్ని తగ్గిస్తుంది.

## పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్



క్యాబేజీతో చేసే వంటలు చాలా తక్కువ. కూర, వేపుడు, మంచురియా మాత్రమే చేస్తారనుకుంటాం కానీ వాటితో వడలు కూడా చేసుకోవచ్చు. పిల్లలకు, పెద్దలకు నచ్చే స్నాక్ రెసిపీ. ఒకసారి చేసుకుంటే మళ్లీ తినాలనిపిస్తుంది.వీటిని చేయడం పెద్ద కష్టమేం కాదు.

కావాల్సిన పదార్థాలు ,క్యాబేజీ తరుగు - ముప్పావు కప్పు
మినప్పప్పు - అర కప్పు, కొత్తిమీర తరుగు - పావు కప్పు
పచ్చిమిర్చి - ఒకటి, ఉప్పు -రుచికి సరిపడా
నీళ్లు - తగినన్ని, నూనె - డీప్ ఫ్రై చేయడానికి సరిపడా
పచ్చి బఠానీ - పావు కప్పు, ఉల్లిపాయ - ఒకటి


తయారీ ఇలా

1. మినపప్పు నాలుగ్గంటలు నానబెట్టి రుబ్బుకోవాలి. నీరు ఎక్కువగా వేయకుండా చిక్కగా రుబ్బుకోవాలి.
2. క్యాబేజీ సన్నగా తరుక్కోవాలి. పచ్చి బఠానీలు ఉడకబెట్టాలి.
3. పచ్చిబఠానీలను మెత్తగా చేత్తో నలిపేయాలి.
4. మినపప్పు రుబ్బును గిన్నెలో వేసి అందులో పచ్చిబఠానీల పేస్టు, క్యాబేజీ తరుగు, ఉల్లిపాయల తరుగు, పచ్చిమిర్చి తరుగు వేసి కలపాలి.
5. అందులో ఉప్పు, కొత్తిమీర వేసి బాగా కలపాలి.
6. కళాయిలో నూనె వేసి వేడెక్కనివ్వాలి.
7. రుబ్బును వడల్లా నూనెలో వేయించుకుంటే క్యాబేజీ వడలు రెడీ అయిపోతాయి.
8. నూనెను పీల్చే కాగితంపై వాటిని వేస్తే వడల్లో ఉన్న నూనెను పీల్చేస్తాయి.

క్యాబేజీ ఉపయోగాలు...

క్యాబేజీ వాసన చాలా మందికి నచ్చదు. కానీ అది పోషకాల పుట్ట. ఇందులో కాల్షియం, అయోడిన్, పొటాషియం, సల్ఫర్, ఫాస్పరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. విటమిన్ల విషయానికి వస్తే ఎ, బి, సి , ఇ, కెతో పాటూ ఫోలిక్ యాసిడ్లు లభిస్తాయి. ఈ కూర తినడం వల్ల బరువు పెరగరు. క్యాలరీలు చాలా తక్కువగా లభిస్తాయి. దీనిలో యాంటీ బ్యాక్టిరియల్, యాంటీ వైరల్ శక్తి అధికం. క్యాబేజీని తరచూ తినడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. మహిళలు దీన్ని తినడం రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. అయితే అధికంగా తింటే మాత్రం సమస్యలు వస్తాయి. ఆడవారిలో థైరాయిడ్ వచ్చే ప్రమాదం ఉంది. అందుకే వారానికి రెండు మూడు సార్లు కన్నా ఎక్కువ తినకూడదు. గుండెజబ్బులు, స్ట్రోక్ వచ్చే అవకాశాన్ని, చర్మ సంబంధిత సమస్యల్ని, అల్సర్లను తగ్గించే లక్షణం ఉంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీనితో చేసిన వంటలు తినడం వల్ల రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. చైనీయులు క్యాబేజీ రసాన్ని ఔషధాల్లో వాడతారు. పచ్చి క్యాబేజీ రసాన్ని తాగినా ఎంతో మేలు జరుగుతుంది. క్యాబేజీని పచ్చిగా కూడా తినగం, ఫాస్ట్ ఫుడ్‌లలో పచ్చిగానే చల్లుతారు. రైస్‌కు ఇవి ఎంతో రుచిని ఇస్తాయి. ఇక టమోటా వేసి వండే క్యాబేజీ కూర,క్యాబేజీ వేపుడు చాలా రుచిగా ఉంటాయి. పిల్లలకు దీన్ని కనీసం వారానికి రెండు సార్లు పెట్టడం వల్ల చాలా మేలు జరుగుతుంది.

## మటన్ మెత్తగా, త్వరగా ఉడకాలంటే.. ఈ టిప్స్ ఫాలో అవ్వండి..!



అల్లం..

మటన్ ఉడికించేప్పుడు దానిలో అల్లం తురిమి/ అల్లం పేస్ట్ వేయండి. ఇలా చేస్తే.. మటన్ తర్వగా ఉడుకుతుంది. అల్లంలోని ప్రొటియోల్కెటి ఎంజైమ్స్ కారణంగా.. మటన్ మెత్తగా, త్వరగా ఉండుకుతుంది. మటన్ కూరలో సాధారణంగా అల్లంవెల్లుల్లి పేస్ట్ వేస్తూ ఉంటాం. కానీ ముందు అల్లం తురము వేసి మాంసం ఉడికిన తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయండి.

బొప్పాయి..


మటన్ ఉడికేప్పుడు.. బొప్పాయి ముక్కలు వేసినా త్వరగా, మెత్తగా ఉండుకుతుంది. కుక్కర్‌లో మటన్ ఉడికించేప్పుడు.. పచ్చి బొప్పాయి ముక్క వేసి మూత పెట్టండి. ఇలా చేస్తే మాంసం మెత్తగా ఉడకడమే కాదు, మృదువుగానూ ఉంటుంది. బొప్పాయిలోని పెపైన్ అనే ఎంజైమ్ మాంసంలోని బంధాలు విడిగొడుతుంది. బొప్పాయిలోని ఎంజైమ్స్ మటన్ తొందరగా ఉడకడానికి సహాయపడతాయి. బొప్పాయి ఎక్కువగా వేయవద్దు.. ఇలా చేస్తే కర్రీ టేస్ట్ మారిపోతుంది.

పెరగుతో మారినేట్ చేయండి..

మటన్ వండటానికి ఒక గంట ముందు.. మాంసాన్ని పెరుగులో మారినేట్ చేయండి. ఇలా మాంసాన్ని పెరుగులో గంటసేపు నానబెటితే త్వరగా ఉడుకుతుంది

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోషన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com